**Sample Question Paper (2022-23)**
**Subject: Telugu (107)**
**Class: XII**

Time: 3 Hrs. Max Marks: 80m

**General Instructions:**

1. The question paper contains 4 sections.
2. Total 80 marks
3. Section-A Reading Comprehension,
   Section-B Grammar,
   Section-C Literature,
   Section-D Creative writing.

---

## భాగము - ఏ

**1. క్రింది గద్యాంశములను చదివి ఇద్దైనా ఒకటి ఎన్నుకొని అడిగిన ప్రశ్నలకు సరియైన సమాధానమును గుర్తించుము.** **5x1=5**

ఏ) తెలుగు సాహిత్యం పలు ప్రభావాలకు లోనయింది. పద్య రూపం లోని ప్రాచీన సాహిత్యం రానురాను పలు రూపాలను పొందింది. అట్లే ప్రపంచవ్యాప్తంగా ఉబికి వచ్చిన పలు ఉద్యమాలు, భారత దేశానికి కూడా విస్తరించాయి. ఆంగ్లేయుల పాలనలో మగ్గుతున్న భారతీయుల్లోను స్వాతంత్ర్యం ఇచ్చను రగిలించిన ఈ ఉద్యమాలు స్వాతంత్ర్యోద్యమం గా పరిణమించి, దేశభక్తి కవిత్వానికి అంకురార్పణ చేశాయి. మన భారత మాతను స్తుతిస్తూ ఆమెకు నమస్కరిస్తూ పలువురు పద్యాలు, గీతాలు రాశారు. వాటిలో దేశభక్తి సంబంధించిన గీతం " దండాలు దండాలు భారత మాత". ఈ గేయాన్ని బాలకవి వడ్డాది సీతారామాంజనేయులు, కాశీ విశ్వనాథ శాస్త్రి కలిసి సంయుక్తంగా రాశారు. ఈ గీతం, మరికొన్ని గీతాలు, కొన్ని ఛందోబద్ధ పద్యాలు కలిపి 1921లో ఈ జంట కవులు' స్వరాజ్య గీతామృతం' అనే పుస్తకాన్ని అచ్చువేశారు. 38 పేజీలున్న ఈ పుస్తకంలో దండాలు దండాలు దండాలు భరతమాత పాట ఒకటే 18 పేజీలను ఆక్రమించింది. ఈ పాటలో మొత్తు 326 పాదాలు ఉన్నాయి. ఆ పాట ఆనాడు పట్టణాలనుండి పల్లెలకు విస్తరించింది. విశేష ప్రజాదరణ పొందింది. అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం ఆ పాటను, పుస్తకాన్ని నిషేధించింది. ఈ గీతాన్ని రాసినందుకుగాను కవులు ఇద్దరిని ప్రభుత్వం క్షమాపణ చెప్పమంది. దీనికి నిరాకరించిన వారికి ఐ.పి.సి. 124 - ఎ, ప్రకారం తొమ్మిది నెలల కఠిన కారాగార శిక్షను విధించింది. 500 రూపాయల జరిమానా వేసింది. అదే కట్టనందుకు మరో మూడు నెలలు జైలు. మొత్తం కలిపి ఒక సంవత్సరకాలం పాటు రాజమండ్రి జైల్లో పెట్టింది. ఈ కఠిన కారాగార వాసం బాలకవి వడ్డాది మాత్రం ధైర్యంగా భరించాడు. జైలు వాతావరణానికి తట్టుకోలేక పూడిపెద్ది కాశీవిశ్వనాథ శాస్త్రి ప్రభుత్వానికి క్షమాపణ రాసిచ్చి, జైలు నుండి విడుదలై, రాజకీయాలకు దూరంగా వెళ్లిపోయాడు. వడ్డాది పూడిపెద్దల పుస్తకాన్ని నిషేధిస్తూ ఆ నాటి బ్రిటిష్ ప్రభుత్వం శిక్షించింది. విశాఖపట్నంలో దేశ స్వాతంత్ర్య ఉద్యమ భావాలను ప్రచారం చేసిన తొలితరం దేశభక్తుడు వడ్డాది.

**ప్రశ్నలు:**

i) 'అంకురార్పణ' ఈ జాతీయానికి అర్థం..

అ) మొదలు పెట్టు ఆ) ప్రారంభించు ఇ) శ్రీకారం చుట్టు. ఈ) పైవన్నీ

ii) భారత మాత గేయాలు రాసిన వారు.

అ) బాల కవి వడ్డాది సీతారామాంజనేయులు, పూడిపెద్ది కాశీవిశ్వనాథ శాస్త్రి. ఆ) గురజాడ, దాశరధి.

ఇ) శ్రీశ్రీ, దాశరథి ఈ) పై వారెవరూ కాదు.

iii) బ్రిటిష్ ప్రభుత్వం నిషేధించిన పుస్తకం.

అ) స్వరాజ్య గీతామృతం ఆ) వరకట్నం ఇ) దేశమును ప్రేమించుమన్నా ఈ) మహాప్రస్థానం

iv) బ్రిటీష్ ప్రభుత్వ బెదిరింపుల వల్ల రాజకీయాలకు దూరంగా వెళ్లినవారు.

అ) వడ్డాది ఆ) పూడిపెద్ధి ఇ) రాయప్రోలు. ఈ) కాళ్లకూరి,

v) బ్రిటిష్ ప్రభుత్వం పుస్తకం రాసినందుకు క్షమాపణ చెప్పని కవులు ఇద్దరికీ ఎంత జరిమానా వేసింది.

అ) 300 ఆ) 124 ఇ) 500 ఈ) 600

**బి)** పాండ్య దేశపు రాజగు ఇంద్రద్యుమ్నుడు శాపవశాన గజేంద్రుడు గా జన్మించాడు. గంధపు చెట్ల వనంలో నివసిస్తున్నాడు. ఒకరోజు అదే వనములో సంచరిస్తూ ఎండకు తట్టుకోలేక సరస్సులో స్నానం చేసి, నీళ్లు తాగి, విశ్రాంతి పొందాలని అనుకున్నాడు. చిన్నగా ఒక సరస్సులోకి దిగాడు. ఒక మొసలి ఏనుగు కాలు పట్టుకుంది. చాలా కాలం ప్రయత్నించినప్పటికీ, మొసలి నుండి తన కాలును విడిపించుకో లేకపోయింది. అప్పుడు మిక్కిలి దుఃఖించుచున్న ఏనుగు తన బలం కంటే మొసలికేఎక్కువ బలం ఉన్నదని భావించి నన్ను విడిపించుటకు ఎవరూ లేరని నిర్ణయించుకుంది. పూర్వజన్మ పుణ్యం వలన ఆ భగవంతుడే తనకు రక్ష అని భావించింది. ఈశ్వరుని ప్రార్థించింది. లోకం ఎవరివల్ల పుడుతుందో, ఎవరితో కలిసి ఉంటుందో, ఈ అవని లయము అవుతుంది. ఈ విశ్వానికి ఏ పరమేశ్వరుడు మూలకారకుడో, అది, మధ్య, అంతము లేనివాడు నాకు రక్ష అని భావించింది. లోకాలు, లోక పాలకులు, లోకులు నశించిన తరువాత కమ్ముకున్న దట్టమైన చీకట్ల అవతల ఎవరు ప్రకాశిస్తాడో, దీనుల పాలిట, ఉత్తమ యోగుల వెంట, దిక్కులన్నిట ఎవరు ఉంటారో, అట్టివాడు నా పట్ల కూడా ఉంటాడు అని భావించింది. దుర్జనుల చేత పీడించి బడు సజ్జనులకు సహాయపడు భగవంతుడు నాకు కూడా సహాయపడతాడు. అందరినీ దయతో చూచువాడు , కష్టాల్లో ఉన్న నన్ను దయతో చూస్తాడు. దీనుల మొరలు వినేవాడు. నా మొదలు కూడా వింటాడు. జగత్తులోని రూపాలన్నీ ఆ భగవంతుని రూపాలే అతడే భక్తులకు దిక్కు లేనివారికి ఆధారం అట్టివాడు నా మొర వినడా, నా బాధ చూడడా, దయతలచి నావద్దకు రాడా అని గజేంద్రుడు భావిస్తాడు. ఓ భగవంతుడా ! నాలో శక్తి నశించింది. ధైర్యం తగ్గిపోయింది. ప్రాణాలు కదిలిపోతున్నాయి. మూర్చ వస్తున్నది. శరీరం అలసి పోయింది. నీవు తప్ప నాకు వేరే దిక్కు లేదు. కష్టాల్లో ఉన్న నన్ను ఆదుకోవటం న్యాయం ఓ దేవా కరుణించవా ? నన్ను ' కాపాడవా ?

**ప్రశ్నలు:**

i) గజేంద్రుడు గా జన్మించినది.

అ) కోసల దేశపు రాజు ఆ) విదర్బ దేశపు రాజు ఇ) పాండ్య దేశపు రాజు ఈ) పంజాబ్ దేశ రాజు

ii) ఎండ వేడికి తట్టుకోలేని ఏనుగు ఏం చేయాలనుకుంది.

ఆ) స్నానం చేయాలనుకుంది ఆ) నీరు త్రాగాలి అనుకుంది ఇ) విశ్రాంతి పొందాలనుకుంది. ఈ) పైవన్నీ

iii) ఈ పేరా చదవటం ద్వారా భగవంతుడు ఎవరి వెంట ఉంటాడు అని తెలిసింది.

అ) దీనుల వెంట ఆ) శ్రీమంతుల వెంట ఇ) అసాధువుల వెంట ఈ) మూర్ఖులవెంట

iv) గజరాజు ఎక్కడ ఉండేవాడు.

అ) మర్రి చెట్లు వనం ఆ) గంధపు చెట్టు వనం ఇ) జువ్వి చెట్లు వనం ఈ) ఈత చెట్ల వనం

V) " అనాది, మధ్య, లయములు ఏ సమాసం. ?

ఆ) బహువ్రీహి ఆ) రూపక. ఇ) ద్వంద్వ. ఈ) కర్మధారయము

**2. క్రిందిగద్యాంశమును చదివి ఇద్దైనా ఒకటి ఎన్నుకొని అడిగిన ప్రశ్నలకు సరియైన సమాధానమును గుర్తించుము** **5x1=5**

ఏ) పూర్వకాలం నుంచి ఇంచుమించు 19వ శతాబ్దం వరకు తెలుగువారి సాంఘిక చరిత్రలు వ్రాయబడలేదు 1949 వ సంవత్సరంలో ఆంధ్ర సారస్వత పరిషత్తు తెలుగులో, సురవరం ప్రతాపరెడ్డి గారి ఆంధ్రుల సాంఘిక చరిత్రను ప్రచురించింది. ఈ గ్రంథం ద్వారా ఆంధ్ర ప్రజలు విజయనగర సామ్రాజ్యంలో పాటించిన ఆచార వ్యవహారాలు, సైనిక వ్యవస్థ, వర్తక వ్యాపారాలు, సాహిత్య వికాసం ఏ విధంగా ఉన్నాయో తెలుస్తుంది. విజయనగర సామ్రాజ్యం క్రీస్తుశకం 1336 లో స్థాపించబడి 1565 తల్లికోట యుద్ధం తర్వాత పతనమయ్యింది. శ్రీ కృష్ణ దేవరాయలు విజయనగర రాజులలో ప్రముఖులు. ఈయన రాజ్యం మంచి చెడుల తో కూడిన ప్రబంధ యుగం. ఇక్కడి ప్రజలు, రాజులు కళాపోషకులు. విలాసవంతమైన జీవితాన్ని గడిపారు. వీరి ముఖ్య వృత్తి వ్యవసాయం. జొన్న, సజ్జ, గోధుమ వీరి ముఖ్య ఆహారధాన్యాలు, ప్రజల వేషధారణ ప్రత్యేకంగా ఉండేది. నేరాలకు కఠిన శిక్షలు ఉండేవి. మల్లయుద్ధాలు, కుస్తీలు ప్రీతికరమైనవి. రాజ్య పరిపాలన సౌలభ్యం కోసం రాజ్యాన్ని మండలాలుగా విభజించారు. మండలాధిపతిని పాలెగాడు అంటారు. విజయనగర రాజుల కాలంలో కూడా లంచాలు, తప్పుడు సాక్ష్యాలు ఉండేవి. వీరి ముఖ్య పండుగలు దసరా,

దీపావళి, హోలీ, కోలాటం, కోడిపందాలు, దున్నపోతుల యుద్ధాలు ఈ ప్రజలకు వినోదాన్ని ఇచ్చే ఆటలు. ఇక్కడి రాజులు, ప్రజలు అందరూ కళాపోషకులు. శిల్పం, చిత్రకళ, సంగీతం, కవిత్వం ముఖ్యమైన కళలు. పంచాయతీ వ్యవస్థ వ్యవస్థీకృత మై, న్యాయ వ్యవస్థ చక్కగా ఉండేది. సైనిక వ్యవస్థలో గుర్రాలకు, ఏనుగులకు, సైనికులకు ప్రాధాన్యత ఉండే ఈ కాలంలో స్త్రీలు కళాకారులే కాదు, యుద్ధ నైపుణ్యత కలవారు. వీరి రాజ్యం తూర్పున కటకం నుండి దక్షినాన రామేశ్వరం వరకు వ్యాపించి ఉండేది విజయనగరం నుండి బట్టలు, బియ్యం, ఇనుము, చక్క ర , సుగంధ ద్రవ్యాలు ఎగుమతి అయ్యేవి. గుర్రాలు, ఏనుగులు, ముత్యాలు, చీనా పట్టు ముఖమల్ లాంటివి దిగుమతి అయ్యేవి.

**ప్రశ్నలు:**

i) విజయనగర సామ్రాజ్య స్థాపన జరిగిన సంవత్సరం

అ) క్రీస్తుశకం 1436. ఆ) 1446 ఇ) 1336 ఈ) 1566

ii) మండల అధిపతి ని ఏమంటారు.

అ) పాలెగాడు ఆ) పోలిగాడు ఇ) పాలిగాడు ఈ) పోటుగాడు

iii) విజయనగరం నుండి ఎగుమతి అయిన వస్తువులు.

అ) ఇనుము ఆ) చక్కెర, బట్టలు ఇ) బియ్యం, సుగంధ ద్రవ్యాలు ఈ) పైవన్నీ

iv) సైనిక వ్యవస్థలో వేటికి ప్రాధాన్యత ఉండేది.

అ) గుర్రాలకు ఆ) ఏనుగులకు ఇ) సైనికులకు ఈ) పైవన్నీ

v) విజయ నగర ప్రజల ముఖ్య వృత్తి.

అ) చేపలు పట్టడం. ఆ) వ్యవసాయం ఇ) బట్టలు నేయుట ఈ) పైవేవీ కాదు

**బి)** తెలుగు సాహిత్య ప్రక్రియల్లో నాటకం ఒకటి. నాటకంలోని కథలోని పాత్రలన్నీ మన కళ్ళముందు నడుస్తుంటాయి. నాటకం, నాటిక, ఏకాంకికల మీద పాశ్చాత్య నాటక సాహిత్య ప్రభావం స్పష్టంగా కనిపిస్తుంది. నాటకంలో నటులు కథ నిజంగానే జరుగుతున్నట్లు భావాన్ని, అనుభూతిని ప్రేక్షకులకు కలిగిస్తారు. అందువల్లనే మన నాటకాన్ని దృశ్యకావ్యం అంటున్నాం. నాటిక, నాటకం కన్నా చిన్నది. తక్కువ అంకాలు కలిగి ఉంటుంది. ఒకే అంకం కలది ఏకాంకిక నాటకానికి నాటికకి ముఖ్యమైన తేడా విస్తృతి లో ఉంది . నవలకు, కథానికకు ఉన్న తేడా ఈ నాటకానికి, నాటికకు కూడా కనిపిస్తుంది. కానీ నాటకాన్ని చిన్నదిగా చేస్తే నాటిక కాదు దేనికదే ప్రత్యేకత కలిగినవి. ఒక మనిషి జీవితాన్ని గాని, జీవితంలోని ముఖ్య ఘట్టాలు, కొంత కాలాన్ని గానీ చెప్పటానికి నాటకం, నవల వంటి విస్తృతమైన ప్రక్రియల్లో అవకాశం ఉంటుంది. మనిషి జీవితాల్లో జరిగే ముఖ్యమైన ఘట్టాలను మాత్రమే చెప్పడానికి కథానిక, నాటిక వంటి ప్రక్రియలు ఉపయోగపడతాయి. నాటకం, నాటిక పూర్తిగా వేరు వేరు స్వభావం కలవి అనడానికి ఇదొక నిదర్శనం. నాటకం విరామం లేకుండా ఏకబిగిన ప్రదర్శించారు. చూసే వారికి విశ్రాంతి కలిగించడం కోసం రంగస్థలం మీద ప్రదర్శించ లేని భాగాలను తీసి వేయడం కోసం నాటకాన్ని కొన్ని భాగాలుగా విభజిస్తారు.

అలాంటి ఒక్కొక్క కథా భాగాన్ని అంకం అంటారు . మళ్లీ ఒక్కొక్క అంకం లోని కథను వీళ్ళ కోసం కొన్ని దృశ్య భాగాలుగా విభజిస్తారు. అటువంటిది దృశ్యాలను రంగాలు అంటారు. సంస్కృత నాటకాల్లో ఐదు నుంచి పది అంకాల నిడివి ఉండాలనే నియమం ఉంది. తెలుగు నాటకాలు మొదలైన అప్పుడు అనువాదాలు వచ్చాయి. కనుక షేక్స్పియర్ నాటకాల ప్రభావం వల్ల అవి ఐదు అంకాలలో ఉండేవి . ఆ తరువాత తెలుగులో నాలుగు, మూడు అంకాలు కూడా వచ్చాయి. నాటిక లో 2,3 అంకాల కు మించి ఉండవు . ఒక గంటలో పూర్తవుతుంది మనిషి నిత్యజీవితంలో ఎదురయ్యే సమస్యలను సులువుగా చెప్పటానికి నాటిక బాగా ఉపయోగపడుతుంది. రచయిత చెప్పదలచుకున్న విషయం సూటిగా, క్లుప్తంగా హృదయాలకు హత్తుకునేట్లు ఉంటుంది .ఏకాంకిక అంటే ఒకే అంశం కలిగి ఉంటుంది . దీనిలో కథ ఒకే విషయాన్ని చెప్పేది ఉండాలి. కథ దానికదే సంపూర్ణంగా ఉండాలి. ఏకాంకికలు స్థలం లో మార్పు ఉండదు . ప్రాచీన కాలపు ప్రహసనాలు అన్ని ఏకాంకిక లే నాటకానికి.

**ప్రశ్నలు**

i) నాటికకు తేడా ఇందులో ఉంది

అ) విస్తృతి ఆ) భాష ఇ) పాత్రలు ఈ) దుస్తులు

ii) సంస్కృత నాటకం లోని అంకాల సంఖ్య.

అ) 5 నుంచి 10 అంకాలు ఆ) 10 ఇ) 8 ఈ) 3

iii) ఏకాంకిక లక్షణం.

అ) ఒకే పాత్ర ఉండటం ఆ) ఒకే అంకం ఉండటం

ఇ) రెండు అంకాలు ఉండటం. ఈ) నాలుగు అంకాలు ఉండటం.

iv) దృశ్య కావ్యం అని దేనిని అంటున్నాం.

అ) నాటకం ఆ) నాట్యం ఇ) ఏకాంకిక ఈ ) సంగీత కచేరి

V) నాటిక ఎన్ని అంకాలలో ఉంటుంది

అ) 2, 3 అంకాలు ఆ) 5, 6 అంకాలు ఇ) 7, 8 అంకాలు. ఈ ) 4 అంకాలు

## భాగము - బి

**3 .క్రిందిప్రశ్నలలో నాలుగింటికి సమాధానాలు రాయము. ప్రతి ప్రశ్నకి నాలుగేసి సమాధానాలు ఉన్నాయి. సరైన సమాధానమును ఎన్నుకొని రాయండి. 4×1=4**

i) ప్రాస అనగా

అ) ప్రతి పద్య పాదంలో రెండో అక్షరం ఆ) మొదటి అక్షరం

ఇ) మూడో అక్షరం ఈ) నాలుగవ అక్షరం

ii) యతి కి పర్యాయపదం

అ) వడి ఆ) విరతి ఇ) విరామం ఈ) పైవన్నీ

iii) భగణం అనగా

అ)UUU ఆ) UI I ఇ) IIU ఈ) IUI

iv) క్రింది వానిలో మత్తేభ వృత్తానికి గణాలు.

అ) భ ర న భ భ ర వ ఆ) న జ భ జ జ జ ర ఇ) మ స జ స త త గ ఈ) స భ ర న మ య వ

v) చంపకమాల పద్యం ఏ జాతికి చెందినది.

అ) ఉపజాతి జాతి ఆ) వృత్త జాతి ఇ) జాతి ఈ) పైవన్నీ

**4) క్రింది ప్రశ్నలలో ఏవైనానాలుగింటికి వానిదిగువ ఇచ్చిన సమాధానాలలో సరియైన సమాధానం రాయండి 4×1=4**

i) నాలుగు వస్తువులు గల అలంకారం.

అ) రూపక ఆ) అతిశయోక్తి ఇ) ఉత్ప్రేక్ష ఈ) ఉపమా

ii) అతిశయోక్తి అలంకార లక్షణం.

అ) గోరంతలు కొండంతలు చేయుట. ఆ) ఉపమాన ఉపమేయం మధ్య సాదృశ్యము చెప్పుట.

ఇ) ఉపమాన ఉపమేయం లకు అభేదము చెప్పుట. ఈ) పైవేవీ కాదు.

iii) హనుమంతుడు సముద్రమును లఘించెను. మహాత్ములకు సాధ్యము కానిది లేదు కదా! ఇది ఏ అలంకారం.

అ) రూపక ఆ) ఉపమా. ఇ) అర్థాంతరన్యాస ఈ) అతిశయోక్తి

iv) క్రింది వానిలో అర్థాలంకారం.

అ) రూపక ఆ) ఉపమా ఇ) అతిశయోక్తి ఈ) పైవన్నీ

v) ఉపమేయం అనగా,

అ) వర్ణము ఆ) అవర్ణ్యము ఇ) ఉపమావాచకము ఈ) సమాన ధర్మం

**5) కింది వానిలో ఏవైనా నాలుగింటికి దిగువ ఇచ్చిన సమాధానంములలో తగిన దానిని ఎన్నుకొని రాయండి.** **4×1=4**

i) సంఖ్యావాచక పూర్వపదముగా ఉంటే.

అ) ద్వంద్వ సమాసం ఆ) ద్విగుసమాసం ఇ) తత్పురుష ఈ) రూపకసమాసం

ii) నలువాయి దీనికి విగ్రహవాక్యం

అ) నాలుగు ముఖములు కలవాడు. ఆ) రెండు ముఖములు కలవాడు

ఇ) మూడు ముఖములు కలవాడు ఈ) పైవేవీ కావు.

iii) ద్వంద్వ సమాసం

అ) ఉభయ పదార్ధ ప్రాధాన్యము కలది ఆ) పూర్వపదార్థప్రాధాన్యమున్నది

ఇ) ఉత్తర పదార్ధ ప్రాధాన్యం కలది. ఈ) పైవన్నీ

iv) విగ్రహ వాక్యము నందు ' అనడి' అనే శబ్దం వచ్చిన ఎడల

అ) ద్వంద్వ సమాసం ఆ) రూపక సమాసం ఇ) తత్పురుష సమాసం ఈ) బహువ్రీహి సమాసం

v) పద్మము నాభియందు కలవాడు. దీనికి సమాసపదం.

అ) పద్మనాభం ఆ) పద్మనాభుడు ఇ) పద్మం నాభం ఈ) పైవేవి కావు

**6) కింది వానిలో ఏదైనా నాలుగింటికి సమాధానము రాయండి. దిగువ ఇచ్చిన సమాధానంములలో తగిన దానిని ఎన్నుకొని రాయండి** **4×1=4**

i) ' పంది ' పదానికి పర్యాయ పదాలు.

అ) వరాహము, సూకరము ఆ) వరాహము, వ్యాఘ్రము ఇ) సూకరము, సర్పము ఈ) పైవేవి కావు

ii) దివిజులు --- పర్యాయపదం

అ) దేవతలు, మునులు ఆ)ఋషులు, మునులు ఇ) అనిమిషులు సురలు ఈ) పైవన్నీ

iii) పుష్పము ---- పర్యాయపదం

అ) విరులు, కురులు ఆ) మరులు, విరులు ఇ) కుసుమం , విరి ఈ) పైవన్నీ

iv) అంబరం ----- పర్యాయపదం

అ) మన్ను, మిన్ను ఆ) నింగి నేల ఇ) ఆకాశం నింగి ఈ) పైవేవి కాదు

v) కన్ను ----- పర్యాయపదం

అ) నేత్రం, నయనము ఆ) నేత్రం. క్షేత్రం ఇ) నయనం , పయనం ఈ) పైవేవి కావు

**7. క్రింది వచన గేయాన్ని చదివి దిగువ ఇచ్చిన ప్రశ్నలకు సరైన సమాధానాన్ని ఎన్నుకొని రాయండి.**

**5×1= 5**

బియ్యంలో రాళ్ళలో
తెలుగులో ఇంగ్లీషు కలిపి ప్రాణాలు నములుతున్న
నాయకులు, మేధావులు
సినిమా స్టార్లు, తెలుగు సార్లు -
ఇంగ్లీషు రైములు కుప్పిగంతుల కింద
తెలుగు పాటల ఊపిరి తొక్కుతున్న
వ్యాపార విద్యాలయాలు
చెవుల్ని పగిలేచ్చ రొదచేస్తూ వచ్చి
నిశ్శబ్దంగా ధన సముద్రంలో కలిసిపోతున్న
విభిన్న భావధారలు -
నిషిద్ధమైన కాబరే డాన్సులే
కసితీరా చట్టబద్ధమైన పాప్ డాన్సులు -
సంప్రదాయం, ఆధునికత, సంస్కారం
మూడింటినీ మిక్సీలో వేసి తిప్పితే వచ్చే
పంచకోళ్ళ కషాయం తాగుతున్న మాటలతో
అస్తిత్వ బాష్పాలు సముద్రాలైన కళ్ళతో
నా ముందు నిలబడ్డాడు కొత్త మానవుడు -
అంతర్జాతీయ వ్యాపార తుఫానులో
సొంతముద్ర చెరిగిపోయిన వింత వస్తువును నేను
మనిషి స్థానంలో వస్తువునారాధిస్తున్న
కొనుగోలుదారుణ్ణి నేను
నిన్న నేను నా అవసరానికే వస్తువులు కొన్నాను.
నేడు నేను నా స్థాయికోసం వస్తువులు కొంటున్నాను

**ప్రశ్నలు:**

i) తెలుగులో ఇంగ్లీష్ మాటల యొక్క వాడకాన్ని కవి దేనితో పోల్చారు?

అ) బియ్యం ఆ) రాళ్లు ఇ) బియ్యంలో రాళ్లు. ఈ) పైవేవీ కావు

ii) ప్రభుత్వం నిషేధించిన కాబరే నృత్యాలే ఇప్పుడు ఏ పేరుతో సాగిపోతున్నాయని కవి అన్నాడు?

అ) సినిమా డాన్సులు. ఆ) పాప్ డాన్సులు ఇ ) స్టేజీ డాన్సులు. ఈ) ఊరేగింపు డాన్సులు

iii) ఈ వచన గేయ రచయిత ఎవరు?

అ) అద్దేపల్లి రామ మోహన్ రావు ఆ) అద్దేపల్లి రామారావు

ఇ ) అద్దేపల్లి రాజమోహనరావు. ఈ) అద్దేపల్లి రాజశేఖర్ రావు

iv) వేటిని మిక్సీలో వేసి తిప్పితే పంచ కోళ్ల కషాయం తయారవుతుంది?

అ) సంప్రదాయం ఆ) ఆధునికత ఇ) సంస్కారం ఈ) పైవన్నీ

v) "పూర్వము నేను నా అవసరానికే వస్తువులు కొన్నాను" మరి ఇప్పుడు దేనికోసం వస్తువులు కొంటున్నానని కవి అన్నాడు?

అ) పరువు కోసం ఆ) స్నేహం కోసం ఇ) స్థాయి కోసం ఈ) పిల్లల కోసం

**8) క్రింది గద్యము చదివి ఇచ్చిన ప్రశ్నలకు తగిన సమాధానములు ఎన్నుకొని రాయండి. 5×1=5**

ఆంగ్లేయులకు క్రికెట్ మొదలైన ఆటలు ఉన్నట్లు తెలుగువారికి ప్రసిద్ధములైన జాతీయ క్రీడలు తక్కువ .లేవు అన్న ది సత్య దూరం కాదు .వయసు వచ్చిన యువజనులు అడునట్టి ఆటలు అరుదు.అట్లని ఆటలు అసలే లేవనికాదు.మన ప్రబంధములలో బాలబాలికలు అడు క్రీడలు అనేకము వర్ణి తములు.అట్టివానిలో ఇప్పటికీ చాలా క్రీడలు వాడుకలో ఉన్నవి. సాధారణముగా పూర్వము ఏడెనిమిదేళ్ల నుండి10 ఏళ్లు వచ్చేవరకు మనదేశంలో బాల బాలికలు కలిసి ఆడుకునేవారు. ఇటీవల బ్రిటీష్ యుగములో ఇంగ్లీష్ విద్య వ్యాప్తమైన కొద్ది , బాల బాలికలు వేరు వేరు పాఠశాలలకు పోయి చదువుకున్న కొద్ది పూర్వపు ఆటలు ,ఆచారములు , మీద అభిరుచి క్రమముగా సన్నగిల్లింది . ఆ ఆటలు కూడా చాలా వరకు ఆటలు అనిపించక మూల బడినవి .ఇందువలన ప్రబంధములులో వర్ణించిన,ఒక శతాబ్దం క్రిందటి వరకు వాడుకలో ఉన్న ఆటలు అనేకము ఎలా ఆడతారో ఎవరికీ తెలియదు .అట్టి ఒక్కొక్క ఆటను అయ్యలరాజు నారాయణ అమాత్యులు తన హంసవింశతి కావ్యములో విడివిడిగా అక్కడ అక్కడ చెప్పాడు . ప్రత్యే కంగా ఒక కథలో, సీసమాలికలో ఒక జాబితా ఇచ్చిఉన్నాడు . ఇందువలన మనకు ఆ ఆటల పేర్లు మాత్రమే తెలియును .కానీ వాటిని ఏ విధముగా ఆడుకోవాలో తెలియట్లేదు .వీటిలో కొన్ని ఇంటిలో , మరికొన్ని ఇంటి వెలుపల ఆరుబయట ఆడుకుంటున్నవి. ప్రత్యేకముగా బాలికలు మాత్రమే , బాలురు మాత్రమే ఆడుకొనే ఆటలు లేకపోలేదు. అచ్చన గండ్లు సాధారణముగా బాలికలు ఆడతారు . కోతి కొమ్మచ్చి కేవలం బాలురు ఆడతారు .కుందిగట్టు , కంబాల ఆట, దాగుడుమూతలు,పుట్లచెందు మొదలైనవి బాల బాలికలు ఇరువురు ఆడతారు .ఈ ఆటల్లో చాలా వాటికి పాటలు కూడా ఉన్నాయి .పాటలు పాడుతూ ఆటలు ఆడుట పూర్వపు పద్ధతి .కానీ పూర్వపు ఆటలతోపాటు చాలా పాటలు అంతరించినవి.

**ప్రశ్నలు**

i) మన ప్రబందములలో ఏమీ వర్ణించ బడ్డాయి?

అ) బాలబాలికలు ఆడు క్రీడలు ఆ) పద్యములు ఇ) ప్రకృతి ఈ) నదులు

ii) .ఇంగ్లీషు విద్య ఎప్పటినుండి వ్యాప్తం అయింది?

అ) బ్రిటషువారు నుండి ఆ) బహమనీ సుల్తానుల నుండి

ఇ) పోర్చుగీసు వారినుండి ఈ) డచ్చి వారినుండి.

iii) హంస వింశతి కావ్యాన్ని రచించినది.

అ) అయ్యలరాజు రాభద్రుడు. ఆ) అయ్యలరాజు నారాయణ అమాత్యులు.

ఇ) అయ్యలరాజు రామభద్రుడు. ఈ) పైవారు ఎవరూ కాదు.

iv) బాలికలు మాత్రమే ఆడే ఆట

అ) అచ్చనగండ్లు. ఆ) కోతి కొమ్మచ్చి. ఇ) ఖో ఖో ఈ) కబడ్డీ

v) బాలబాలికలు ఇద్దరు ఆడే ఆటలు ఏవి.

అ) కుందికట్టు. ఆ) కంబాలాట ఇ)దాగిలిమూతలు ఈ) పైవన్నీ

**9 . కింది వానికి అడిగిన విధంగా జవాబులు రాయండి** **4×1=4**

i) ' భగీరథ ప్రయత్నం '. ----- జాతీయానికి అర్థం

అ) గట్టి ప్రయత్నం ఆ) గొప్ప ప్రయత్నం ఇ) పట్టువీడని ప్రయత్నం ఈ) పైవన్నీ

ii) అంకురార్పణము ----- జాతీయానికి అర్థం

అ) మొదలు పెట్టడం ఆ) మొదలుపెట్టక పోవటం

ఇ) మొదలు పెట్ట లేకపోవడం ఈ) పైవేవీ కావు

iii) " ఎవరి కష్టాలు వారికి ఉంటాయని " చెప్పేందుకు వాడే సామెత ఏది.

అ) ఎంత చెట్టుకు అంత గాలి ఆ) మొక్కై వంగనిది మానై వంగునా

ఇ) నిప్పు లేనిదే పొగ రాదు ఈ) చల్లకొచ్చి ముంత దాచినట్లు.

iv) " ఏ ఎండకు ఆ గొడుగు పట్టు " ఈ సామెతను ఏ సందర్భంలో ఉపయోగిస్తారు.

అ) అవకాశవాదాన్ని తెలియజెప్పుట ఆ) అనవసర పట్టుదలతో ఉన్నప్పుడు

ఇ) మూర్ఖత్వాన్ని తెలుపుట. ఈ) పైవన్నీ

## భాగము - సి

**10. ఈ కింది ప్రశ్నలలో ఒక ప్రశ్నకు జవాబు రాయండి.** **1×5=5**

i) గెలుపెద్దుల మాన్యమును గురించి రాయండి.

ii) అడిదము సూరకవి చాటుపద్యాన్ని వివరించండి.

**11. ఈ కింది వానిలో ఒకదానికి సందర్భ సహిత వ్యాఖ్య రాయండి.** **1×3=3**

i) విద్యార్థుల్ని పాఠశాలు వదిలి పికెటింగ్ చెయ్యమన్నారు.

ii) ."వస్తూ చూస్తిమి రోస్తిమి" అంటూ అప్పటి యాసను కూడా తమాషాగా అనుకరించాడు.

iii) ఈ ప్రదర్శనలన్నియు గ్రామీణులందరికీ ఉచితమే.

**12 . కింది పద్యాలలో ఒకదానికి ప్రతిపదార్థ తాత్పర్యం రాయండి.** **1×6=6**

i) మధ్యా 'తడయక పుట్టిననాఁడ తల్లిచేఁ దండ్రిచే విడువ<br>
బడితి; నిప్పుడు పతిచేతను విడువఁబడియెదనొక్కొ<br>
నుడువులు వేయు నింకేల? యిప్పాటి నోములు దొల్లి<br>
కడఁగి నోఁచితిని గాకేమి' యనుచును గందె డెందమున'ఒ

ii) ఉ. రాముని డాఁగురించి, నిను రావణుఁ డెత్తుక వచ్చువేళ, నీ<br>
హేమ విభూష ణావళుల నేర్పడ ఋష్య మహాద్రి వైచినన్<br>
మే మవి తీసి దాఁచితిమి, మీ పతి యచ్చటి కేఁగుదేరఁగాఁ<br>
దామరసాప్త నందనుఁడు తా నవి సూపినఁ జూచి మెచ్చుచున

**13. కింది ప్రశ్నలలో ఒక దానికి ఇరవై వాక్యాలలో జవాబు రాయండి.** **1×5=5**

i) కర్మభూమిలో..... పాఠం ద్వారా కవి వివరించిన వరకట్న దురాచారాన్ని విశ్లేషించండి.

ii) సమాజంలో వచ్చిన మార్పుల పట్ల అద్దేపల్లికి కలిగిన ఆవేదనను తెలపండి.

**14. ఈ కింది వానిలో ఒకదానికి సందర్భ సహిత వ్యాఖ్య రాయండి.** **1×3=3**

i) " జీవులకు హృద్యంబే కడున్ శీతమే "

ii) "మార్కెట్లోన సరుకులాయెనే "

iii) " పదం పద్యం పట్టి నిలిచెను కీర్తులపకీర్తుల్ "

**15.కింది ప్రశ్నలలో ఒకదానికి సమగ్రంగా సమాధానం రాయండి.** **1×6=6**

i) . "గవేషణ" నాటిక సారాంశాన్ని తెలపండి.

ii) "ఆశ ఖరీదు అణా"లో కృష్ణవేణి పాత్ర స్వభావాన్ని విశ్లేషించండి.

## భాగము - డి

**16 . కింది ప్రశ్నలలో ఒకదానికి 20 వాక్యాలలో జవాబు రాయండి.** **1×6=6**

i) రాయప్రోలు వారి గురించి రాయండి.

ii) శతక లక్షణాలు తెలిపి మీకు తెలిసిన ఒక శతకం గుఱించి వివరించండి

iii) శ్రీ శ్రీ మహాప్రస్థానం గురించి వివరించండి

**17 . ఈ కింది వానిలో ఒక అంశమును గురించి 200 పదాలకు మించకుండా వ్యాసము రాయండి.1×6=6**

i) డిజిటల్ ఇండియా ii) అడవులు - ప్రయోజనాల

iii) వార్తాపత్రికలు iv) విద్యార్థులు దేశభక్తి

***